రజతోత్సవాన్ని విజయవంతం చేద్దాం



నాయకులతో మాట్లాడుతున్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహ యాదవ్



బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నరసింహ యాదవ్

బాలానగర్ : బీఆర్ఎస్ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా 27 న జరుప తలపెట్టిన రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం మల్లికార్జున కాలనీలోని ఆయన నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ సర్వసభ్య సమావేశంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పెస్టర్‌ను విడుదల చేశారు. కాంగ్రెస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకట్టడం కోసం రజతోత్సవ సభ దోహద పడుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరుగుతున్న అభివృద్ధికి వ్యత్యాసం ఉందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో విఫలమైందని ఆరోపించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కర్రె జంగయ్య, సయ్యద్ ఎజాజ్, ఇర్ఫాన్, మేకల హరినాథ్, గడ్డం నర్సింగ్ రావు, లలిత, అనురాధ, శ్రీనివాస్, యాదగిరి, పిట్ల రాజు, బాలరాజ్, మక్కల సత్యనారాయణ, నాగేశ్, పోచయ్య, ఐలేశ్, సంపత్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

27న వరంగల్‌కు భారీగా తరలిరండి

కేపీహెచ్‌బీ కాలనీ : వరంగల్‌లో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాస రావు కోరారు. బుధవారం డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో.. ప్రజలకు కష్టాలు పెరిగాయన్నారు. కరెంట్ కష్టాలు పెరిగాయని, తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అభివృద్ధి కోసం ఒక పైసా కూడా కేటాయించాలని పరిస్థితులు ఉన్నాయన్నారు. గతంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు కనిపిస్తుందని.. నేటి కాంగ్రెస్ పాలన దుస్థితిని ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు జనగాం సురేష్ రెడ్డి, మందలపు సాయిబాబా చౌదరి, రాజేశ్ రాయ్, పాతూరు గోపి, పలువురు మహిళా నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మాదాపూర్ : బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సన్నాహక సభను విజయవంతం చేయాలని మాదాపూర్ డివిజన్ గౌరవాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అయ్యప్ప సొసైటీలో సన్నాహక సభను దృష్టిలో ఉంచుకొని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీ నాయకులు తరలి రావాలని కోరుతూ సమావేశాన్ని నిర్వహించారు. నాయకులు బిక్షపతి ముదిరాజ్, బాబు మియా, సలీం, రాహుల్, ఇమ్రాన్, అరవింద్, గౌస్, షరీఫ్, వసంత్, రాజేందర్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీలో సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

సన్నాహక సమావేశం

కుత్బుల్లాపూర్ : వరంగల్‌లో నిర్వహించబోయే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సన్నాహక సమావేశం నేడు దుండిగల్ గండి మైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యాలయంలో నిర్వహించినట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కార్యాలయం నుంచి బుధవారం ప్రకటన విడుదల చేశారు. ఉదయం 9 గంటలకు జరిగే సన్నాక సమావేశానికి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్

సరిపడా తాగునీరు అందించాలి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు వినతిపత్రం అందజేస్తున్న కేపీహెచ్‌బీ కాలనీ1,2 వ ఫేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 16: మహిళలు ఖాళీ బిందెలతో రోడ్ల ఎక్కాల్సిన పరిస్థితి నెలకొన్నదని, సరిపడా తాగునీరు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేనకు కేపీహెచ్‌బీ కాలనీ1,2 వ ఫేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, మహిళలు వినతిపత్రం అందజేశారు. కాలనీలు, బస్తీల్లో తాగునీటికి ఇబ్బందులున్నాయని, అధికారులను అడిగితే స్పందించడం లేదన్నారు. పదేండ్ల లో నగరంలో తాగునీటి కోసం ప్రజలు ఏనాడు ఇబ్బందులు పడలేదని..గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఖాళీ బిందెలతో మహిళలు రోడ్లెక్కే వారని.. నేడు కూడా అవే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఇంటి ఎదుట బోరు వేసుకున్నా.. నల్లాలకు మోటర్ బిగించిన కేసులు నమోదు చేస్తూ వేధిస్తున్నారని.. తాము ఎలా బతకాలని ఎమ్మెల్యేకు మొర పెట్టుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు కనీసం తాగునీళ్లు కూడా అందించకుండా.. అక్రమ కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సమంజసమన్నారు. నల్లాలకు మోటర్ పెడితే జరిమానా విధిస్తామని, కేసులు పెడతామని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. జలమండలి అధికారులు ట్యాంకర్లను బయటకి అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జలమండలి కార్యాలయాల ఎదుట ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. తక్షణమే నల్లాలకు బిగించిన బోరు మోటర్లను తొలగించే చర్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగిన ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు టి.సాంబయ్య, వి. సాంబయ్య, శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, హేమ సుందర్, శివారెడ్డి, విజయ్ కుమార్, కొండారెడ్డి, నంది కిశోర్ పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు

అల్లాపూర్, ఏప్రిల్ 16 : దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. రాజీవ్‌గాంధీ నగర్‌లో రూ.15 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాణ్యతా ప్రమాణాలు పాటించి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో అస్లం బేగ్, షేక్ అజీం, మహమ్మద్ రఫీ, ఉస్మాన్ జమీల్, దావూద్, ఇస్మాయిల్, జావీద్ పాల్గొన్నారు.

బండి రమేశ్ క్షమాపణ చెప్పాల్సిందే

కేపీహెచ్‌బీ కాలనీ : అంబేద్కర్‌ను అవమానించిన కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేశ్ క్షమాపణ చెప్పాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ డిమాండ్ చేశారు. కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావును కలిసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

అదేవిదంగా కూకట్‌పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు డిమాండ్ చేశారు. బుధవారం అఖిలపక్ష, దళిత ఐక్య వేదిక నేతలు కలిసి.. అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్, ఎంఐఎం నేత మహంకాళి శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల కవిత, బీజేపీ నేతలు శ్రీనివాస్ గౌడ్, ఎలగల సాయి, ఎమ్మార్పీఎస్ నేతలు ముత్యపాక శ్రీనివాస్, మాల మహానాడు అధ్యక్షుడు పబ్బతి కృష్ణ, ఫతేనగర్ నేతలు నగేశ్, శారద పాల్గొన్నారు.

స్వల్ప అగ్ని ప్రమాదం

దుండిగల్ : బాచుపల్లి పీఎస్ పరిధిలోనీ ఆటోమొబైల్ షాప్ లో స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి లోని రేణుకా ఎల్లమ్మ కాలనీ రోడ్డులో ఇంతియాజ్ రాయల్ ఆటోమొబైల్స్ షాపులో స్పేర్ పార్ట్స్ , ఇంజన్ , బ్రేక్ ఆయిల్ విక్రయం చేస్తాడు. బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో దుకాణంలో మంటలు గమనించిన స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో వాటిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రమాదంలో షాపు నిర్వాహకుడికి రూ. 2 లక్షల నష్టం జరిగినట్లు సమాచారం.

మియాపూర్ : డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపూతామని హైదర్ నగర్ కార్పొరేటర్ నార్ని శ్రీనివాసరావు పేర్కొన్నారు . అల్లాపూర్ సొసైటీలో అధికారులు, కాలనీవాసులతో కార్పొరేటర్ బుధవారం పర్యటించారు. యూజీడీ నిర్మాణ పనులు సాగుతున్నాయని, వెలుగని వీధి దీపాల స్థానంలో కొత్తవాటివి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రియాంక నరేందర్, సుధాకర్ ,కాలనీవాసులు పాల్గొన్నారు

తైబజార్ వేలం పాట..రూ.23 లక్షలు

దుండిగల్ : దుండిగల్ మున్సిపాలిటీ తైబజార్‌కు సంబంధించిన వేలంపాటను బు ధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఐదుగురు పోటీ పడగా అత్యధికంగా రూ.23 లక్షలకు బిడ్ వేసిన సత్యవతి తైబజార్ నిర్వహణ హక్కులను దక్కించుకున్నది. తోపుడు బండ్లు, రోడ్డు సైడ్ వ్యాపారాల నుంచి నిర్వహణ ఖర్చులను మున్సిపాలిటీ విధించిన నిబంధన ప్రకారం ఏడాది పాటు వసూలు చేసుకునే వెసులుబాటు ఉన్నది. 2026 మార్చి 31 వరకు సత్యవతి తైబజార్ నిర్వహణకు సంబంధించి హక్కులను కలిగి ఉంటుందనీ కమిషనర్ స్పష్టం చేశారు. వేలం పాటలో పలువురు అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

రక్తదానం..ప్రాణదానం

కొండాపూర్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని కొండాపూర్‌లోని రంగారెడ్డి జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిణి రెడ్డి అన్నారు. బుధవారం దవాఖానాలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాల్లో వైద్యులు, సిబ్బంది రక్త దానం చేశారు. రక్తదానం చేసిన వైద్య సిబ్బందిని సూపరింటెండెంట్ అభినందించారు. ర కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ చంద్ర కృష్ణ, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి.ప్రవీణ్, వైద్య, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

శేరిలింగంపల్లి : గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన గచ్చిబౌలి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, బయ్యారంనకు చెందిన కవిరి రంజిత్ నగరంలో జెప్టో బాయ్. శామీర్‌పేట్, కేశవరంతో ఓ వ్యక్తి వద్ద గంజాయి తీసుకొని వచ్చాడు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఇందిరానగర్ బస్‌స్టాప్‌లోఉండగా ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. నిందితుడి నుంచి 250 గ్రా. గంజాయిని స్వాధీనం చేసుకొని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

ఆచూకీ లభ్యం

కుత్బుల్లాపూర్ :ఈనెల 13న దూలపల్లిలోని లింగయ్య చెరువులో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన విదితమే. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులకు మృతుడి ఆచూకీ లభించింది. మృతుడు చత్తీస్‌ఘడ్, కోర్బా జిల్లా యువత తాలూకా రితియాకర్‌కు చెందిన ఊరేటి శివ (33). కొన్ని నెలల కిందట దూలపల్లిలో బహుళ అంతస్తుల సంజన అపార్ట్‌మెంట్స్ నిర్మాణ పనులు కూలిగా పని చేస్తున్నాడు. 11న సాయంత్రం పనులు ముగించుకొని రాత్రి 8:30 గంటలకు లింగయ్య చెరువు వద్దకు వెళ్లి మద్యం సేవించి వస్తుండగా ప్రమాదవశత్తు చెరువులో పడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

విద్యా కుసుమాలకు చేయూత

ఎమ్మెల్యే వివేకానంద్‌ను సన్మానిస్తున్న సంధ్య కుటుంబ సభ్యులు

కుత్బుల్లాపూర్ : ఎమ్మెల్యే వివేకానంద్ చేయూతతో వైద్యవిద్యను పూర్తిచేసి ఆదర్శంగా నిలిచిన సంధ్య కథ.. వివరాల్లోకి వెళితే.. సూరారం 60 గజాలు – తెలుగు తల్లి నగర్‌లో నివాసముండే ముదిగొండ లక్ష్మయ్య, లక్ష్మమ్మకు నలుగురు సంతానం. ముగ్గురు ఆడపిల్లలు ఝాన్సీ, సంధ్య, కల్యాణి, అబ్బాయి ఆదిత్య.. ఆడపిల్లలను భారంగా భావించే సమాజంలో లక్ష్మయ్య దినసరి కూలీ అయినా.. ప్రోత్సహిస్తూ .. స్ఫూర్తిగా నిలిచేలా చదివించారు. రెండో కూతురు సంధ్య నాల్గవ తరగతి వరకు సూరారంలోని శ్రీరత్న మోడల్ స్కూల్, తర్వాత గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి గౌలి దొడ్డిలోని రెసిడెన్షియల్ పాఠశాలలో పదోతరగతి వరకు కొనసాగించారు. 2016లో జరిగిన పదో తరగతి పరీక్షల్లో 9.5 పాయింట్స్‌తో ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విభాగాన్ని ఎంచుకొని 2016 – 18 వరకు గౌలిదొడ్డిలోని గురుకులంలో ఇంటర్ అభ్యసించి 966 మార్కులు సాధించింది.

2018 – 2019 వరకు గౌలిదొడ్డి, గురుకుల పాఠశాలలో లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకొని 2019లో జరిగిన నీట్ పరీక్షలో 4,545 వ ర్యాంక్ సాధించి ఎర్రగడ్డలోని ఈఎస్ఐలో ఎంబీబీఎస్ సీటును సాధించింది.లక్ష్మయ్య ఫీజు కట్టలేక సతమతమవుతున్న సందర్భంలో..బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్‌ను ఆశ్రయించారు. చదువు నిమిత్తం అవసరమయ్యే ఖర్చులను తానే పూర్తిగా భరిస్తూ ఎమ్మెల్యే ప్రోత్సహించారు.

సంధ్య ఇటీవల వైద్య విద్యను పూర్తిచేసి పట్టాను పొందింది. వివేకానంద్ బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య విద్య పూర్తి చేసిన సంధ్య కుటుంబ సభ్యులు ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపిల్లలు, మగ పిల్లలు అంటూ ఎవరినీ తక్కువ చూడవద్దన్నారు. పేదరికంలో పుట్టి వైద్య విద్యను పూర్తి చేయాలన్న సంధ్య ఆశయం బాగా నచ్చిందని, పేదలకు వైద్యాన్ని అందించడంతోపాటు రాబోయే తరాలకు స్ఫూర్తిని పంచిన వారమవుతామన్నారు. సంధ్య రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత లక్ష్యాలు సాధించేందుకు తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు.

సంధ్యను అభినందిస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

ఎంబీబీఎస్ పట్టాను అందుకున్న విద్యార్థిని సంధ్య

సూరారం కాలనీలో స్ట్రీట్‌ఫైట్

దుండిగల్ : వృద్ధురాలి ఇంటి కోసం సూరారం కాలనీలో స్ట్రీట్ ఫైట్ జరిగింది. కర్రలు, బ్యాట్లతో ఇరువర్గాలకు చెందిన యువకులు నడిరోడ్డుపై దాడులకు దిగడం కలకలం రేపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హనుమకొండకు చెందిన లక్ష్మి వృద్ధురాలికి సూరారం కాలనీలో 400 గజాల ఇంటి స్థలం ఉన్నది. ఆమెకు ముగ్గురు కొడుకులు, కూతురు ఉన్నది. వృద్ధురాలి భర్త, ఇద్దరు కుమారులు గతంలోనే మృతిచెందగా రెండో కుమారుడు మూడు నెలల క్రితం మరణించాడు. ఈ క్రమంలో రెండు నెలల క్రితం అతని ఆస్తికలు గంగలో కలిపేందుకు వెళ్లగా, ఇదే అతనుగా భావించిన ఆమె చెల్లెలి కొడుకు కిరణ్ ఇంటి తాళాలు బద్దలు కొట్టి ఆక్రమించుకున్నాడు. అయితే అది తన కూతురుకు ఇవ్వాలని నిశ్చయించుకుంది. కూతురు కుటుంబ సభ్యులు, చెల్లెలి కుటుంబ సభ్యులను ఇల్లు కాలి చేయాలని కోరుతున్నారు. దీనికి చెల్లెలి కుటుంబ సభ్యులు ససేమిరానడంతో నాటి నుంచి ఇరు వర్గాల మధ్య వివాదం నెలకొన్నది. దీంతో లక్ష్మి కూతురు వసంత రెండు నెలల క్రితం తమకు న్యాయం చేయాలని సూరారం పోలీస్‌లకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించారు. వృద్ధురాలి కూతురి కొడుకు భరత్ మంగళవారం సాయంత్రం తన స్నేహితులతో కలసి వచ్చి చెల్లెలి కూతురు కొడుకు అయిన కిరణ్, అతని తండ్రి వీరస్వామితో వాగ్వాదానికి దిగి, అంతటితో ఆగకుండా బయటికి లాగి చితకబాదారు. కిరణ్ సైతం తన స్నేహితులను పిలిపించుకొని భరత్ కుటుంబ సభ్యులపై ఎదురుదాడికి దిగాడు. బ్యాట్లు, కర్రలు చేతబోని నడిరోడ్డుపై స్వైర విహారం చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండు నెలలుగా పోలీసులు సమస్యకు పరిష్కారం చూపకుండా జాప్యం చేయడం కారణంగానే దాడులు జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

హైడ్రా అధికారుల పర్యటన.. పెరిగిన ఫిర్యాదులు

వినాయక నర్సరీని పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

దుండిగల్ : సర్వే తీరును నిరసిస్తున్న స్థానికులు

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ సర్వే నం. 25/1, 25/2 ప్రభుత్వ స్థలల ఆక్రమణలపై పెరుగుతున్న ఫిర్యాదులతో హైడ్రా అధికారులు స్పందించారు. బుధవారం ఆయా ప్రాంతాల్లో సందర్శించి ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను గుర్తించారు. 25/1 సర్వే నం. ప్రభుత్వ స్థలాన్ని కొందరు ఓ క్వారీని పూడ్చి 1500 గజాలు ఆక్రమించినట్లు ఫిర్యాదులు వెళ్లాయి. వినాయక నర్సరీ, నల్ల పోచమ్మ టెంపుల్ ఆలయం సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని, దానికి అనుకొని ఉన్న ఓ ప్రైవేట్ స్కూల్‌లో సందర్శించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ స్థలాలను గుర్తించారు. 25/1 సర్వే నం.లో ఓ వ్యక్తి 58 జీవో కింద దరఖాస్తు చేసుకున్నాడని ఎలాంటి అనుమతులు రాకముందే స్థలాన్ని మాయం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ స్థలంలో నర్సరీని ఏర్పాటు చేసుకొని యదేచ్ఛగా ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు పూనుకున్నారు. మరో వ్యక్తి ఏకంగా నిర్మాణాలు చేపట్టడం పట్ల హైడ్రా అధికారులు అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. అధికారులు ఆక్రమణకు గురైన స్థలాలపై ఏ మేరకు చర్యలు తీసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది.

కబ్జాదారుల గుండెల్లో గుబులు..

అధికారులు పర్యటించడంతో కబ్జాదారుల గుండెల్లో గుబులు మొదలైంది. రాత్రికి రాత్రే టిప్పర్లను పెట్టి క్వారీని పూడ్చి వేయించి 1500 గజాల స్థలాన్ని చదును చేశారు. తాత్కాలిక షెడ్లు నిర్మాణాలు చేపట్టేందుకు పూనుకున్నారు. కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు మాత్రం సాదాసీదాగా కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నట్లు వినికిడి.

వివాదాస్పదంగా మారిన భూ సర్వే

దుండిగల్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గండి మైసమ్మ దుండిగల్ మండలం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ లో బుధవారం చేపట్టిన ఏడీ సర్వే వివాదాస్పదంగా మారింది. సర్వే నం.ర్ 235 లో ఓ వ్యక్తికి కొంత భూమి ఉంది. పక్కనే సర్వే నం.236 లో గాగిల్లాపూర్ లోని పలువురు గ్రామస్తులకు భూములు ఉన్నాయి. సరిహద్దు రాళ్లు ఏర్పాటు విషయంలో ఇరు వర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నది. గతంలోనే తమ భూములకు సంబంధించిన హద్దులను ఏర్పాటు చేయాలని సర్వేనం. 236 లోని గ్రామస్తులు ఏడీ సర్వేకు విజ్ఞప్తి చేయగా పెడచెవిన పెట్టిన అధికారులు గ్రామస్తులకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, ఉన్నట్టుండి బుధవారం సర్వే నంంబర్ 235 భూ యజమానికి అనుకూలంగా ఏడీ సర్వే చేపట్టడం పట్ల స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పైగా గామస్తులను సర్వే జరుగుతున్న చోటుకి రాకుండా పెద్ద ఎత్తున పోలీసు బలగాలను ఏర్పాటు చేయడంతో పాటు అటుగా వెళ్లే వారిని అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. బలవంతంగా చేపట్టిన ఈ సర్వే చెల్లదని, నిష్పక్షపాతంగా మళ్లీ సర్వే చేయాలని స్థానికులు కోరుతున్నారు. సర్వే నిర్వహిస్తున్న సమయంలో చుట్టుపక్కల ఉన్న భూ యజమానులు సైతం ఉండాలని నిబంధనను అధికారులు కాలరాయడం పట్ల స్థానికుల్లో ఆగ్రహం వ్యక్తం అవుతుంది. తమ వద్ద డబ్బు, పలుకుబడి లేని కారణంగానే అధికారులు తమకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేసేంతవరకు పోరాడుతామన్నారు.

రెడ్డి కాలనీలో అక్రమంగా షెడ్ నిర్మాణం

మియాపూర్ : రెడ్డి కాలనీలో అనుమతులు లేకుండా భారీ షెడ్ నిర్మా ణాన్ని చేపడుతున్నారు. 1000 గజాల స్థలంలో ఈ పనులు జోరుగా కొనసాగుతున్నాయి .షెడ్డు నిర్మాణానికి అడ్డుగా వచ్చిన చెట్లను సైతం నిర్వాహకులు నరికేశారు. కాలనీలో ఎటువంటి నిర్మాణాలకు అనుమతులు లేకపోతుండగా .. దీన్ని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు వాణిజ్య అవసరాల కోసం షెడ్డును చేపడుతున్నారు. నిర్మాణంపై పట్టణ ప్రణాళిక విభాగం అధికారులకు ఫిర్యాదులు అందినప్పటికీ పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ వాణిజ్య సంస్థ వ్యాపార లావాదేవి నిమిత్తం భారీ షెడ్డు నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు. చెట్లు నరకడంతో పాటు అక్రమంగా షెడ్డు నిర్మాణంపై అధికారులకు ఫిర్యాదులు అందాయి. అయినప్పటికీ పనులు జోరుగా కొనసాగుతున్న నేపథ్యంలో పలు అనుమానాలకు తావిస్తోంది.

తమ్మిడికుంటలో ఆక్రమణలను తొలగించిన హైడ్రా

మాదాపూర్ : అక్రమంగా వెలిసిన నిర్మాణాలను హైడ్రా అధికారులు తొలగించారు. తమ్మిడికుంట ఎఫ్టీఎల్ పరిధిలో కొంతమంది అక్రమంగా షెడ్యూలు, గదులు ఏర్పాటు చేసుకొని నివాసాలు, వ్యాపార సముదాయాలను ఏర్పరుచుకున్నారు. దీంతో గురువారం హైడ్రా సిబ్బంది అక్కడకు చేరుకొని వాటిని తొలగించారు. బాధితులు ఏండ్ల నుండి నివాసాలు ఏర్పరచుకున్న మమ్ములను హైడ్రా అధికారులు ఉన్నట్లుండి రోడ్లపై పడేస్తే మా పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR
ARB No. M/KA 851 of 2024
Between:-
M/s.Margadarsi Chit Fund Private Limited., Ramagundam ...Disputant
AND
BADDI SATHISH & Others ...Opponents
NOTICE
To,
O-1 BADDI SATHISH,
S/o.Shankar,
R/o.Flat No. 104,
Bharath Kiranmayi Residency
Sriram Nagar Colony,
Kondapur, Hyderabad.
Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above dispute is posted on **30-05-2025** for your appearance. On that day you have to appear in person at 10:30 A.M. before the Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.
Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**